


# నవభూమి

జిల్లా అనుబంధం

18 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## ఆదివాసీలకు మెరుగైన సౌకర్యాలు

# అందించడమే లక్ష్యం

- ఎస్పీ రోహిత్ రాజు
- త్వరలో మొబైల్ హాస్పిటళ్లను ప్రారంభిస్తాం
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎస్పీ





**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామం నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్లు బీటి రోడ్డును గురువారం ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణంలో ఉన్న కాజ్ వేలు, కల్వర్ట్ ల పనులను పరిశీలించారు. శఅనంతరం పూసుగుప్ప చేరుకొని అక్కడ నుండి ఇటీవల పూర్తయిన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శించారు. సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం, భీమారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు. నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే పూసుగుప్ప, చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటళ్లను ప్రారంభించనున్నామని అన్నారు. అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,శస్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి పాల్గొన్నారు

## భూ సమస్యలకు శాశ్వత

# పరిష్కారమే భూభారతి

- భూమి విలువ 5 లక్షలు లోపు ఆర్డీవో పరిధిలోకి:కలెక్టర్ జితేష్ వి.పాటిల్,
- ఐదు లక్షలు మించితే కలెక్టర్ స్థాయిలో భూ సమస్యల పరిష్కారాలు





**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారాఅవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించ కుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగు తుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు,సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్‌లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్‌లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమాలు

# ఆగవు! అదంతే!

- ఒకే ఒక్క రోజులో ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చు
- చట్టాలు చేసేవారే ఆ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు
- ట్రాక్టర్ల సౌండ్‌లతో నిద్ర లేస్తున్న పల్లెటూళ్ళు
- చట్టాలతో చుట్టరికం చేస్తున్న అక్రమార్కులు



**ధర్మపురి శ్రీనివాసాచారి / టేకులపల్లి ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** చట్టం తన పని తాను చేయలేనప్పుడు, దాని చుట్టూ అనేక చుట్టరికాలు చేరతాయి. అక్రమ మార్గంలో సంపాదన కోసం ఈ చుట్టాలు, ఈ చుట్టరికాలు చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటాయి. ఇది చరిత్ర చెబుతున్న అక్షర సత్యం. చంపినోడే సంతాపం తెలిపినట్టు, చట్టాలు చేసేవారే ఆ చట్టాలను అమలు చేయకుండా, తాము పాటించకుండా ఉల్లంఘిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమార్కులు ఈ చట్టాలను అడ్డం పెట్టుకొని చుట్టరికాలతో యదేచ్ఛగా చెలరేగిపోతూ, తమ అక్రమ సంపాదనలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తారు. ఇప్పుడు అదే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ఏకధాటిగా కొనసాగుతోంది. అక్రమాలను అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు, అక్రమార్కులకు రహదారులు బార్లాగా తెరుస్తున్నారు. తాము కూడా ఎంతోకొంత కాసులను తమ ఖాతాల్లో వేసుకుంటున్నారు. టేకులపల్లి మండలంలో అనేక పల్లె గ్రామాలు ఉదయం కోడి కూతతో కాకుండా ఇసుక ట్రాక్టర్ల ఇంజన్ మోతలు, టేపు రికార్డుల గావుకేకల పాటల గోలతో నిద్రలేస్తున్నాయి. తెల్లవారుజాము 3 గంటల నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పదుల సంఖ్యలో పరుగులు పెడుతున్నాయి. వాస్తవంగా టేకులపల్లి మండలంలో అధికారికంగా ప్రకటించిన ఇసుక ర్యాంపులు గాని, ఇసుక రీచ్ లు గాని, ఇసుక వేలం పాటలు గాని అసలే లేవు. కానీ ప్రతిరోజు సుమారు 50 నుంచి 70 ట్రాక్టర్ల ఇసుక టేకులపల్లి మండలం నుంచి ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా దొంగ దారుల్లో కాకుండా దొరదారుల్లోనే తరలిపోతోంది. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసే సాగుతోందని మండల వాసులు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారు. అయితే నవ్వితే నాకేంటి సిగ్గు అన్న చందంగా అధికారుల ప్రవర్తన ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని ఒడ్డుగూడెం, చంద్రు తండా, రాజు తండా, బొమ్మనపల్లి, బోరింగ్ తండ, సీతారాంపురం, సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సంపత్ నగర్, చింతోని చలక, కోయగూడెం మద్రాసు తండా గంగాపురం, చుక్కల మూడు, ఎర్రాయిగూడెం తదితర ఊళ్ళ జనాన్ని తెల్లవారుజామున నిద్ర లేపుతూ, టేకులపల్లి నడి సెంటర్ మీదుగా, పోలీస్ స్టేషన్ ను ఆనుకొని రోడ్డు మీదుగా ఇసుక ట్రాక్టర్లు, ఇసుకను దూర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. అయితే ఈ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడానికి అటవీ శాఖ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు తమ శక్తి మేరకు విధులు నిర్వహిస్తున్నారు. అయినా ఇసుక అక్రమ రవాణాకు ఎక్కడ కూడా బ్రేకులు పడిన దాఖలాలు కనిపించవు. ఎందుకని, ఇక్కడే ఉంది అసలు మర్మం. అయితే అప్పుడప్పుడు ఇసుక ట్రాక్టర్లను అది కూడా రెండు, మూడు ట్రాక్టర్లను మాత్రమే అధికారులు పట్టుకుంటారు. అప్పుడు ఒక స్టేట్మెంట్ను విడుదల చేస్తారు. అది ఏమిటి అంటే, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొంటారు. మండలంలో అసలు అధికారిక ఇసుక రీచ్ లు కానీ, రాంపులు గాని లేనే లేవు కదా. మరి అలాంటప్పుడు అనుమతులు అనే మాటకు తావు ఎక్కడిది. ఇదో ఎవరికి అర్థం కాని నిఘూడ రహస్యం. ఫారెస్ట్ అధికారులు అర్ధరాత్రులు వాగులు, వంకలు తిరుగుతూ, ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవాల్సిన అవసరం ఏమాత్రం లేదు. కడుపులో చల్ల కదలకుండా, టేకులపల్లి పోలీస్ స్టేషన్ దగ్గర ఎంచక్కా కుర్చీ వేసుకుని రహదారి పక్కన కూర్చుంటే చాలు. ఒక్కటంటే ఒక్కరోజులోనే ఇసుక అక్రమ రవాణాను మొదలు అంట అరికట్టవచ్చు. ఆ పని మాత్రం చెయ్యరు. అంటే ఎక్కడ ఉంది లోపం. మీరే చెప్పండి ఇసుక అక్రమాలు ఆగుతాయా ఆగవా. కచ్చితంగా ఆగవు, అదంతే!

# తెలంగాణ లా సెక్రటరీని కలిసిన లక్కినేని



**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలంగాణ లా సెక్రటరీ ఆర్. తిరుపతి ని తెలంగాణ సెక్రటేరియట్ లో గురువారం కలిశారు. 2019 నుండి న్యాయవాదులుగా నమోదు అయినవారికి హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న హెల్త్ కార్డులలో వైద్య ఖర్చుల పరిధిని రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పెంచాలని, అదనంగా యాక్సిడెంటల్ పాలసీ కింద రూ.10 లక్షల బీమా ప్రయోజనం కలిగిన పాలసీని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ మేరకు లా సెక్రటరీ లక్కినేని సత్యనారాయణ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఏఐకెఎస్ జాతీయ సమితి సభ్యులుగా ముత్యాల ఎన్నిక



**పాల్వంచ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** తమిళనాడు రాష్ట్రం లోని నాగపట్నంలో జరుగుతున్న ఏఐకేఎస్ 30వ జాతీయ మహాసభలలో జాతీయ సమితి సభ్యులుగా కొత్తగూడెం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 115 మంది తో నూతన జాతీయ సమితిని ఈ జాతీయ మహాసభల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సిపిఐ పాల్వంచ మండల పట్టణ సమితి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జై బాపూ జై భీమ్ జై సం విధాన్ పాదయాత్ర

**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 17:** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం 5 గంటలకు మండల పరిధిలోని సకినవీడుగ్రామంలో జైబాపు-జై భీమ్-జైసంవిధాన్ పాదయాత్ర ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసిప్రారంభించారు.సకన వీడు గ్రామంలో పాదయాత్ర నిర్వహించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలపై కార్యకర్తలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని పిలుపునిచ్చారు. మోలుగు మడు, ఇనగాలి, రామన్నపాలెం గ్రామాల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమపథకాలపై అవగాహన కల్పించారు. కేంద్రంలోని బిజెపిప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారు నరసింహారావు,శీలం ప్రతాప్ రెడ్డి, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, పంబి సాంబశివరావు,గంటా తిరుపతమ్మ, రాజీవ్ గాంధీ,నాగిరెడ్డి, పసుపులేటి వెంకటనారాయణ, కంచర్ల వెంకటనరసయ్య, పాండు రంగారావు, పిచ్చిరెడ్డి,దేవర కొండ శ్రీను,బాబురావు అన్ని గ్రామాల అధ్యక్షులు, అనుబంధసంఘాలఅధ్యక్షు లు,క్లస్టర్ ఇన్చార్జిలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సంక్షేమానికి సంబంధించిన ఫైల్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

■ రీజియన్ పర్సనల్ అధికారులతో జిఎం పర్సనల్ కవితా నాయుడు సమీక్ష




**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సి ఎండి ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం జిఎం(పర్సనల్) కవితా నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, కార్పొరేట్ ఏరియాల వారిగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కోర్టు కేసులు, ఉద్యోగుల పదోన్నతులు, కారుణ్య నియామకాలు పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్,పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. గైర్హాజరయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని,తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని,అలాగే వెల్ఫేర్ కి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏజిఎం జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం కే.అజయ్ కుమార్, డిజిఎంలు ఎస్.రమేశ్, ఎస్.వరప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, జి.వి.మోహన్ రావు,వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్ ముకుంద సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ సివివిఎస్ మూర్తి, ఎల్.తిరుపతి, కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా ఈద్ మిలాప్





**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించడం లోనే ఆనందం దాగి ఉంది. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిల్వ రాజ్.రామవరం లో జమాతే ఇస్లామి హింద్ మస్జీద్ ఏ ఆది కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈద్ మిలాఫ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని ప్రతి ఒక్కరూ తమ తమ విశ్వాసాలకు అనుగుణంగా జీవిస్తూ ఇతరుల విశ్వాసంను కూడా గౌరవించాలి అని అన్నారు. విశ్వహిందు పరిషత్ సినియర్ సభ్యులు కొదమ సింహం పాండురంగ చార్యులు మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి గా కలిసి మెలిసి జీవించడం లో మన కొత్తగూడెం ముందు ఉంటుంది అని జమాతే ఇస్లామి హింద్ ఇలా అందరినీ కలిపి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందు అభినందించారు. జమాత్ జిల్లా అధ్యక్షుడు షారుఖ్ యాజ్దాని మాట్లాడుతూ రంజాన్ మాసం లో మానవాళి మార్గదర్శి ఖురాన్ అవతరించిన మాసం అని మనిషిని మంచి వాడిగా మానవతా విలువలు కలిగిన మనిషిగా జీవించేలా రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఫహీం దాదా మాట్లాడుతూ బిన్న సంస్కృతులకు నిలయం అయిన భారత దేశంలో కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు హిందూ ముస్లింల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నాయి అని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్, సుధాకర్, నారాయణ మసీదు కమిటీ అధ్యక్షుడు జైనులాబుద్దీన్,కలీం,మస్తాన్, అఫ్జల్,మౌలానా రహ్మతుల్లా హుస్సేనీ, రబ్బానీ, ఇర్ఫాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ర్యాంకులతో కార్పొరేట్ స్కూల్స్ మోసం

■ తల్లిదండ్రులు వాస్తవాలు గ్రహించాలి

■ ఎంఈఓకి ట్రస్మా వినతిపత్రం



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 17 :** తప్పుడు ర్యాంకులతో కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తున్నాయని ట్రస్మా ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందించారు. సత్తుపల్లిలో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతి పరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఆరోపించారు. ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటూ చేస్తున్న మోసాలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ చేసిన మోసాలను విద్యార్థులు తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నా రనాన్నరు.నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ , విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూ బదనాం చేస్తున్నారన్నారు. విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన ,రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారన్నారు. అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా కోరారు. ఎంఈఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ వినతిపత్రం లోని అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై ర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## గార్ల కానిస్టేబుల్‌కు ప్రతిభా పురస్కారం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 17:** గార్ల పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న బి. శ్రీను కు మహబూబాబాద్ జిల్లా ఉత్తమ ప్రతిభ పురస్కారం లభించింది. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాం నాధ్ కేకన్ గురువారం ఉత్తమ ప్రతిభ పురస్కారం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమర్ధవంతంగా విధులు నిర్వహించే నిర్వహించే ప్రతి ఉద్యోగి సమాజం లో సముచితమైన స్థానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డిఎస్పీ లు పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్న శ్రీను కు గార్ల -బయ్యారం రవి, గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష అభినందించారు.

## గార్లలో పేద ప్రజలకు అన్నదానం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 17:** గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేద ప్రజలకు గురువారం అన్న దానం చెయ్యగా మరి కొందరు కార్యకర్తలు గార్ల సీనియర్ మాజీ విలేకరి కి ఆర్థిక సహాయం చేశారు. స్థానిక వర్తక సంఘం భవనం లో ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ ను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య కత్తిరించి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా నాగేశ్వరరావు, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, మాలోతు వెంకట్ లాల్,కోరం సురేందర్, కట్టా శ్రీనివాస్, షేక్ యాకుబ్ పాష,పల్లా నర్సయ్య, గుల గుట్టు లెనిన్, మోయిన్, కిషన్, ఉపేందర్ రెడ్డి, హతీరాం, నాగరాజు, మల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృది చెందితే రూ.4 లక్షల పరిహారం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** వడదెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల నష్ట పరిహారం చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆపద్బాంధు పేరుతో రూ.50 వేలు చెల్లించేవారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పట్టణ, స్థానిక సంస్థల ప్రజలు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు వడదెబ్బతో మృతి చెందుతున్న బాధితుల పట్ల సహృదయంతో స్పందించి అట్టి కుటుంబాలను ఆదుకోవాలనే దృడ సంకల్పంతో పరిహారాన్ని పెంచటం శుభపరిణామమని, అధికారులు ఇట్టి విషయమై మున్సిపాలిటీ, ఎంపిడిఓ, తహశీల్దారు కార్యాలయంలో ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని యాకూబ్ పాషా కోరారు

## పాల్వంచ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో

# ఘనంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన్నలు

■ పాల్గొన్న ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మీప్రసన్న





**పాల్వంచ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని ఉల్వనూరు గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉలవనూర్ సెక్టార్ బంజారా రైతు వేదికలో పోషణ పక్షం లో భాగంగా సామూహిక శ్రీమంతలు , అన్నప్రసన్న కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మిప్రసన్న పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ మొదటి వేయి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఒక గర్భవతి తను గర్భం ధరించిన దగ్గర నుండి సరియైన పోషకాహారం తీసుకోవాలని, కనీసం నాలుగు సార్లు అయిన ఆరోగ్య పరీక్ష చేయించుకోవాలని, తగినంత విశ్రాంతి తీసుకొవాలని సూచించారు. అదే విదంగా క్రమం తప్పకుండా వైద్యుల సూచన మేరకు ఐరన్ కాల్షియం టాబ్లెట్స్ తీసుకొవాలన్నారు. ప్రసవం అయ్యే వరకు 270 రోజులు, ప్రసవం అయినా దగ్గర నుండి ఒక సంవత్సరం అంటే 365రోజులు, రెండవ సంవత్సరం 365 రోజులు మొత్తం 1000 ఇది బిడ్డ జీవితంలో గోల్డెన్ డేస్ అన్నారు. ఈ దశలో బిడ్డ బ్రెయిన్ 80 శాతం డెవలప్ ఔతుందని, బిడ్డ పెరుగుదల అత్యంత వేగంగా ఉంటుందిని, రోగ నిరోధక శక్తి ఎక్కువగా పెరుగు తుందని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత హనుమంతు పోషకాహారం వయసు తగిన విధంగా పెడుతూ తల్లిపాలు కొనసాగించాలన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, వారి సంరక్షణ ఆటపాటలతో వారిని ఉల్లాసపరుస్తూ ఆహారం అందించాలన్నారు. మూడు సంవత్సరాల నుంచి, ఆరు సంవత్సరాల్లో



పిల్లలందరికీ అంగన్వాడీ కేంద్రం లోని చదివించాలన్నారు. సెక్టార్ సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ లోకల్ లో దొరికే ఆహార పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలని, మునగాకు, ఇప్పపువ్వు, ఆకుకూరలు వాటి ప్రాముఖ్యత గురించి తెలియచేస్తూ, కచ్చితంగా బిడ్డ బరువులు ప్రతినెల పర్యవేక్షించు కోవాలన్నారు. గర్భవతులు కూడా తప్పని సరిగా తమ బరువులు పర్యవేక్షించి కోవాలని, రక్త హీనత రాకుండా ఐరన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం తినాలని, క్రమం తప్పకుండా ఐరన్ కాల్షియం టాబ్లెట్స్ తీసుకొవాలని వివరించారు. ఈ కార్య క్రమం లో సెక్టార్ లోనీ టీచర్స్ కృష్ణ కుమారి, చుక్కమ్మ నర్శిరతం, చంద్రకళ, ప్రమీల, పద్మ, అరుణ, లక్ష్మి దేవి, బంజార ఆశ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు యూనియన్ లీడర్లతో ప్రత్యేక సమావేశం

■ ట్రైబల్ మ్యూజియం స్టిక్కర్లు ఆవిష్కరణ చేసిన

■ ఐటిడిఏ పిఓ బి రాహుల్





**భద్రాచలం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు,150 సంవత్సరాల ముందు వారి జీవనశైలి కట్టుబాట్లు నేటి తరానికి తెలియజేసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియంను భక్తులకు, పర్యాటకులకు తెలియజేసి, వారు మ్యూజియమును సందర్శించే విధంగా భద్రాచలం ఆటో డ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని మ్యూజియం అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో భద్రాచలంలోని ఆటో రిక్షా యూనియన్ లీడర్లు, డ్రైవర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి కొన్ని సూచనలు ఇస్తూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు పర్యాటకులు తప్పనిసరిగా పర్ణశాల, పాపికొండలు చూడడానికి వెళ్లడానికి మొగ్గుచూపుతారని అంతకంటే ముందు గిరిజన సాంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్ మ్యూజియం చూసే విధంగా భక్తులకు తెలియజేయాలని అన్నారు. ట్రైబల్ మ్యూజియంలో పాత తరం కళాఖండాలతో పాటు వారి వ్యవసాయ పద్ధతులు, గిరిజన వంటకాలు, పాతకాలపు ఇండ్లు వెదురుతో తయారుచేసిన వివిధ కల్చర్ కు సంబంధించిన బొమ్మలు, పెయింటింగ్ చిత్రాలు అన్ని మ్యూజియంలో ఏర్పాటు చేశామని అన్నారు. గిరిజన కల్చర్ను అంతరించిపోకుండా ముందు తరానికి తెలిసే విధంగా అన్ని మౌలిక వసతులతో పాటు చిన్నపిల్లలకు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు, పాత తరం గిరిజనులు వేటాడే విల్లంబులతో ఆర్చరీ, నేటితరం యువకులు ఇష్టంగా ఆడుకునే బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు



చేశామని, మ్యూజియంను వేరే రాష్ట్రాల నుండి వచ్చేవారు మ్యూజియంను సందర్శించి వారి కల్చర్ యొక్క సారాంశాన్ని తెలుసుకొని పాతతరం గిరిజన వంటకాలు తనివి తీర చెవి చూసి సంతోషంగా వెళ్లేలా సంబంధిత ఆటో డ్రైవర్లు గురుతర బాధ్యత తీసుకోవాలని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల వద్ద అధిక రేట్లు వసూలు చేయకుండా నామమాత్రం రేట్లు తీసుకొవాలని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం నకు సంబంధించిన వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు తో పాటు ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు అందించి ఆటోరిక్షా లకు స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో, వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## బైక్ ఆక్సిడెంట్ వ్యక్తికి తీవ్ర గాయాలు



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 17 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని మర్రిగూడెం గ్రామ శివారులో ఆబ్బుగూడెం మార్గమధ్యంలో గొర్రెల కాపరి కి బైక్ మీద వస్తున్న సత్తుపల్లి మండలం రేగల్లపాడు వాసి మద్యం మత్తులో గొర్రెల కాపరి జంగిలి నరసింహ కి బైక్ తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి

## కోడవటంచలో కిన్నెరసాని వాగుపై లోవెల్ వంతెనపై ఐ లెవెల్ నిర్మించాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కి వినతి

**గుండాల ఏప్రిల్ 17 నవభూమి:** గుండాల మండల భూభారతి అవగాహన సదస్సుకు వచ్చిన జిల్లా కలెక్టర్ జిత్తీస్ పాటిల్ కి కొడవటంచ గ్రామ ప్రజలు కిన్నెరసాని లో లెవెల్ వంతెన పై ఐ లెవల్ వంతెన నిర్మించాలని, కొడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఏడు చెక్ డ్యామ్ మొలకల వాగుపై ఇసుక మేటలు తొలగించాలని, కొడవటంచ గ్రామంలో అంతర్గత రోడ్లకు సిసి రోడ్లు శాంక్షన్ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, పర్శిక రవి, మాట్లాడుతూ కోడవటంచ, నాగారం, పాలగూడెం ప్రజలకు వర్షాకాలం వస్తుందంటే కునుకు నిద్ర లేకుండా పోతుందని ఎప్పుడూ కిన్నెరసాని వాగు వస్తుందో అని భయంతో కునుకు తీస్తున్నారని ఈ బాధలను జిల్లా కలెక్టర్ అర్థం చేసుకుని కొడవటంచ కిన్నెరసాని ఏడు మేలకాల వాగుపై హై లెవల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. అట్లాగే కొడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఏడు మేలుకల చెక్ డ్యామ్ పై వేసిన ఇసుకమేటలను తొలగించి కొడవటంచ, నాగారం ,పాలగూడెం గ్రామ ప్రజలకు సాగునీరు అందించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు పర్శక రవి, ఈసం మల్లయ్య, వజ్జ మంగయ్య పాల్గొన్నారు.



## మేము సైతం - అధ్యాపకుల నిరసనకు

# మద్దతుగా విద్యార్థుల ఆందోళన









**ఖమ్మం, నవభూమి, ఏప్రిల్ 17:** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టర్ అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని అధ్యాపకులు తలపెట్టిన ఆందోళనకు విద్యార్థులు మద్దతుగా నిలిచారు. స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల ఎదుట పీజీ, వ్యాయామ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే కాకుండా అక్రమంగా తెచ్చిన జీఓ 21కి వ్యతిరేకిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల తీర్చిదిద్ది సమాజాభివృద్ధిలో కీలకంగా మారిన విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికల క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకుండా నేరుగా నియామకాలు చేపట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. అదేవిధంగా పార్ట్ టైమ్ కాంట్రాక్టుగా అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎస్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మంద సురేష్, మస్తాన్ లు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించే వరకు కాంట్రాక్ట్ అధ్యాపకులు, విద్యార్థులతో పాటు తాము మద్దతుగా నిలిచి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకొని ఏళ్ల తిరుపడి పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ చేసిన అనంతరమే కొత్త వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఈ సందర్భంగా వార్ను సంఘీభావం తెలిపారు. విద్యార్థులు సమైక్య, వెంకటేష్, సురేష్, ఠాగూర్ పాల్గొనగా దీక్షా శిబిరంలో అధ్యాపకులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, మదు, శ్రీనివాస్, రాజీవ్ రాజ్, లక్ష్మి హరిత, రమ కూర్చున్నారు

# గుండాల మండలంలో కలెక్టర్ పర్యటన







**గుండాల ఏప్రిల్ 17 నవభూమి:** రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గుండాల మండలం ఆళ్లపల్లి గ్రామం రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్, ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట మండలం జగ్గారంలో, దుప్పి మాంసం చర్మం స్వాధీనం



**కొత్తగూడెం ఏప్రిల్ 17 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట మండలం పట్వారిగూడెం సమీపంలోని జగ్గారంలో ప్రముఖ వ్యక్తికి చెందిన తోటలో 5 కేజీలు దుప్పి మాంసం చర్మం విశ్వసినీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై వైడ్ లైఫ్ అధికారులను నవభూమి సంప్రదించగా రేపు వివరాలు తెలియ చేస్తామని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎవరు పట్టుబడలేదని, తోటకు సంబంధించిన వ్యక్తిని పిలిపించామన్నారు

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి






**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 17 :** క్రికెట్ ఆడుకుంటామని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు రాజీవ్ గృహకల్ప సమీపంలోని మృత్యువాత పడి కనిపించారు. స్థానికులు, అర్బన్ పోలీసుల కథనం ప్రకారం ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన పెన్విత్ (14), కిరణ్ (14) లు స్నేహితులు. ఓకే ప్రాంతంలో నివాసము ఉండటమే కాకుండా స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. పిచ్చిలో సైతం పోటీ పడుతూ ముందుండేవారు. క్రికెట్ ఆడుకునేందుకు వెళ్తున్నామని ఇంట్లో వారికి చెప్పి దానవాయిగూడెం సమీపంలో రాజీవ్ గృహకల్ప సమీపంలోని మున్నేరు వాగులో ఈతకు వెళ్లారు. లోతులకు వెళ్లడంతో నీట మునిగి గల్లంతయ్యారు. వారిని రోడ్డుకు తెచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న అర్బన్ పోలీసులు హృదయాలను పరిశీలించగా వారి వద్ద దొరికిన ఆధారాల ప్రకారంగా త్రీ టౌన్ ప్రాంతానికి చెందినవారుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి ఘటన స్థలానికి చేరుకొని జీవులుగా ఉన్న తమ పిల్లలను చూసి రోదించారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బంధువులు అక్కడికి వచ్చి సరదాగా గడిపే ఇరువురు ఇక లేకపోవడంతో వచ్చిన వారి రుద్రనాలతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి . పోస్ట్ మార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సికింద్రాబాద్ వాసి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లిలియన్ వెరోనికా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన

**ఖైరతాబాద్ ఏప్రిల్ 17 (నవభూమి ప్రతినిధి)-** లిల్లీయన్ వేరోనికా ఫాదర్ జోనథన్ పాల్ మదర్ విక్టోరియా సికింద్రాబాద్ నివాసులైన లిలియన్ వెరోనికా తొమ్మిదవ తారగతి చదువుతున్న విద్యార్థిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు, డిసెంబర్ ఒకటైనా కీబోర్డు ప్లే చేసి రికార్డు సృష్టించి గిన్నిస్ రికార్డ్ కైవాసం చేసుకున్నారు. ఒకేసారి 1000 మందికి పైగా ఆన్లైన్ లో కీబోర్డ్ బోర్డు వీవించటం లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ చోటు సంపాదించారు.అగస్టిన్ డన్ డెంగీ ఆద్వర్యంలో గత ఏడాది డిసెంబర్ నెల 1 న 1046 మందికి ఒకేసారి ఆన్లైన్ లో ఎలక్ట్రికల్ కీ బోర్డు వీవించారు .దీన్ని ఇంటాగ్రంలో పోస్ట్ చెయ్య టంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు వారిని గుర్తించారు.

# ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది
- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు





**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 17:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ గారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్ లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆగిన పనులను పునః ప్రారంభించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుదీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 18 ఏప్రిల్-** స్వాతి రెసిడెన్సీ దగ్గర ఆగిన ట్రంక్ లైన్ పనులు ప్రారంభం. ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుప్రక్కల దాదాపు పది కాలనీ వాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి:ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ రోజు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర గత సంవత్సరన్నర క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు మళ్ళీ ప్రారంభం చేస్తున్న నేపథ్యంలో ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులు మరియు స్థానిక చుట్టుప్రక్కల కాలనీ వాసులచే అట్టి ప్రదేశాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా చుట్టుపక్కల కాలనీవాసులు(బాలాజీ నగర్,ఫేస్.2,లక్ష్మీ భవాని కాలనీ,టీ నగర్,కె.వి.ఎన్.రెడ్డి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ,స్వాతి రెసిడెన్సీ,లక్ష్మీ ప్రసన్న కాలనీ,ఆదర్శ్ నగర్,పవన్ గిరి,ఎల్లారెడ్డి ఫేస్.2 తదితర కాలనీలు) హాజరయ్యారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి అట్టి డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో అట్టి ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కొరడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది.అయితే కొందరు నాయకులు అట్టి స్థల యజమానిని బెదిరించి అట్టి స్థలం ఇవ్వొద్దని వారికి తెలిపినా నేపథ్యంలో వారు అట్టి ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారు అని తెలిపారు.మరోసారి అట్టి ప్రైవేటు యజమానులచే పలు దఫాలుగా మాట్లాడి స్థలం ఇవ్వడానికి ఒప్పించడం జరిగింది.ఎన్నో అడ్డంకులు అధిగమించి ప్రస్తుతం పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు.అలాగే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ప్రస్తుత స్థితిగతులు చూసుకొని ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు.ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఎర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పోచపోయిన జగదీష్ యాదవ్,చంద్రారెడ్డి,నర్సింగ్ గౌడ్,అనిల్ కుమార్,నాగార్జున రెడ్డి మరియు వాటర్ వర్క్స్ అధికారులు రాజు,బిల్డర్ జగన్ మోహన్ రెడ్డి,పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా కాలనీ పార్కు స్థలాన్ని రక్షించండి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 17:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని శ్రీ సాయిబాబా కాలనీలో పార్క్ స్థలాన్ని కబ్జాదారుల నుండి మున్సిపల్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది . శ్రీ సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల కథనం ప్రకారం 1967లో గ్రామపంచాయతీ ఉన్న సమయంలో సర్వే నెంబర్ 593.593 లో 13.22 ఎకరాలలో 17/66 ప్రకారం 148 ప్లాట్లు ఏర్పాటు చేశారు . అందులో 2530 గజాల స్థలాన్ని పార్కు కోసం వదిలేశారు . కానీ సంబంధిత పార్కు స్థలాన్ని నాడు గ్రామపంచాయతీకి రిజిస్టర్ చేయలేదు . కాలక్రమమైన కొనుగోలుదారులు అసోసియేషన్ గా ఏర్పడ్డారు 2008 ప్రాంతంలో 928 గజాల స్థలంలో అల్వాల్ మున్సిపాలిటీ వారు పార్కు ఏర్పాటు చేశారు